TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 151 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, మే 02, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## వారణాసిలో 13న మోడీ నామినేషన్

- భారీ ర్యాలీ నిర్వహించేలా ఏర్పాట్లు



**వారణాసి, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్నారు. ఆ క్రమంలో ఆయన నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. మే 13వ తేదీ ఆయన నామినేషన్ వేయనున్నట్లు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఆ రోజు ర్యాలీలో పాల్గొనే ముందు ప్రధాని మోదీ.. కాశీ విశ్వేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.అనంతరం ఆయన వారణాసిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. 2014 ఎన్నికల నుంచి వారణాసిలో మోదీ ఎన్నికవుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ప్రత్యర్థిగా యూపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. వారణాసి లోక్‌సభ స్థానానికి ఎన్నికల చివరి దశ.. అంటే ఏడో దశలో.. జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనుంది. అందుకోసం మే 7వ తేదీన నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ నెల 14వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అందుకు ఒక రోజు ముందు మోదీ నామినేషన్ వేయనున్నారు. ప్రధాని మోదీ నామినేషన్ కోసం ఇప్పటికే పార్టీ రాష్ట్ర యూనిట్‌ను ఏర్పాటు చేసింది.

# రాష్ట్రాన్ని మాఫియాల రాజ్యంగా మార్చేసిన జగన్

- జే బ్రాండ్లు పెట్టి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసారు
- అధికారంలోకి రాగానే వ్యవస్థలను బాగు చేస్తా
- ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌పైనే తొలి సంతకం
- చీరాల సభలో చంద్రబాబు వెల్లడి

**చీరాల, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రాన్ని మాఫియాల రాజ్యంగా మార్చేశారని వైకాపా ప్రభుత్వంపై తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. ఇష్టానుసారం జే బ్రాండ్లు పెట్టి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని, 30వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తంచేశారు. దుర్మార్గ పాలనను తుదముట్టించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా చీరాలలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రాన్ని జగన్ నియంతలా పాలించాలను కున్నారు. విధ్వంసం చేయడమే ఆయన స్వభావం. అప్పులు వచ్చే పరిస్థితి లేదు.. ఆదాయం తగ్గింది. జీతాలు ఇవ్వలేరు. భవన నిర్మాణ కార్మికులు పని దొరక్క ఆత్మహత్యలు చేసుకున్నారు. టీచర్లను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టారు. స్కూళ్లకు రంగులు వేస్తే.. పిల్లలకు చదువు వస్తుందా? అంటూ ప్రశ్నించారు. రూ.పది ఇచ్చి రూ.వంద దోచేస్తుంటే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందా? ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చి.. ఆస్తులను బలవంతంగా రాసుకున్నారు. ప్రజల భూములపై జగన్ పెత్తనం ఏంటన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు దస్త్రంపైనే రెండో సంతకం చేస్తానని ప్రకటించారు. మళ్లీ చంద్రన్న బీమా అమలుచేస్తాం. సహజంగా మారణిస్తే రూ. 5 లక్షలు, ప్రమాదంలో చనిపోతే రూ. 10 లక్షల బీమా కుటుంబానికి అందజేస్తాం. ప్రతీ కుటుంబానికి ఆరోగ్య బీమా కల్పిస్తాం. అందరికీ డిజిటల్ హెల్త్‌కార్డులు జారీ చేస్తాం. మండల కేంద్రాల్లో జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుచేసి బీపీ, షుగర్ ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేస్తామని అన్నారు. విధ్వంసం చేయడమే జగన్ స్వభావమని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన కొన్నిరోజులకే ప్రజావేదికను కూల్చి పాలన ప్రారంభించారని ధ్వజమెత్తారు. పోలీసు వ్యవస్థ ద్వారా ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తున్నారని విరుచుకుపడ్డారు. జగన్ ఏపీలో ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు తీసుకువచ్చారని అన్నారు. ఈ సైకోను ఇంటికి సాగనంపాలని అందరిలో కసి ఉందన్నారు. జగన్ దుర్మార్గ పాలనను తుదముట్టించి ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని మాటిచ్చారు. డ్రైవింగ్‌రాని వ్యక్తి పాలనలో ఏపీ రివర్స్ గేర్‌లో వెళ్లిందని విమర్శించారు. ఏపీని రూ. 13 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని ఫైర్ అయ్యారు. ఏపీకి కేంద్రం నుంచి అప్పులు వచ్చే పరిస్థితి లేదని.. ఆదాయం తగ్గిందని.. జీతాలు ఇవ్వలేరని అన్నారు. ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే పరిపాలన చేయాలన్నారు. ఇష్టానుసారం జేబ్రాండ్లు పెట్టి ఏపీని అతలాకుతలం చేశారని ఏకిపారేశారు. ఏపీలో 30వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులు పని దొరక్క ఆత్మహత్య చేసుకున్నారని వాపోయారు. ఏపీని జగన్ నియంతలా పాలించాలనుకున్నారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## వైకాపా గూండాలకు భయపడకండి

- అన్యాయాలపై తిరగబడండి
- గంజాయికి కేంద్రంగా రాష్ట్రం
- పెందుర్తి సభలో ధ్వజమెత్తిన పవన్

**అనకాపల్లి, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**



గంజాయి సరఫరాలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, ఏపీలో 23 లక్షల మంది దీనికి అలవాటు పడ్డారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సభలో పవన్ ప్రసంగించారు. 'రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా వైకాపా నేతలు మా ఆస్తులు దోచేశారని చెబుతున్నారు. వైకాపా గూండాలకు ప్రజలు భయపడక్కర్లేదు. అన్యాయంపై తిరగబడాలి. ప్రజల కోసం రోడ్లపైకి వచ్చా.. తిట్లు, దెబ్బలు తిన్నా. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు ఇవ్వని వైకాపాకు ఓటేస్తారా? జగన్‌ను గద్దె దించుదాం.. కూటమి ప్రభుత్వాన్ని స్థాపిద్దాం. ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం. ప్రజల భవిష్యత్తు కోసం త్రిమూర్తుల్లా ముందుకు వెళ్తున్నాం' అని పవన్ తెలిపారు. ఎలమంచిలి : జగన్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పవన్ ప్రసంగించారు. జగన్‌కు ఇచ్చిన ఒక్క ఛాన్స్ ఇక చాలు.. వచ్చే ఎన్నికల్లో మీకు మీరు ఛాన్స్ ఇచ్చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హక్కుల కోసం పోరాడితే ప్రజలపై కేసులు పెట్టారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదని అడిగితే కొట్టారని ధ్వజమెత్తారు. వైకాపా ఎమ్మెల్యే కన్నబాబురాజు కాదు.. కన్నాల బాబు అని నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే లేఅవుట్ వేసిన ప్రాంతంలోని భూములు కూడా కబ్జాచేస్తున్నారని ఆరోపించారు. సింహాచలం ఆలయ భూమిని ఆక్రమించుకొని కన్నాల బాబు భారీ భవంతి నిర్మించుకుంటే అడిగేవారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత బలమైన నాయకులు ఉన్నా, ఎన్ని చట్టాలు ఉన్నా, ఎంత గొప్ప రాజ్యాంగం ఉన్నప్పటికీ పాలించేవాడు సరిగ్గా లేకపోతే ప్రజలకు న్యాయం జరగదని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఓటు చాలా విలువైందన్నారు. సగటు మనిషిలా ఉండి పోవడానికి తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రాణాలు తెగించి ఒక నయవంచకుడు, గూండా, దోపిడీ దారుడితో పోరాడుతున్నట్టు చెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే ప్రజల కోసం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

## అయోధ్యరాముడిని దర్శించుకున్న రాష్ట్రపతి

- ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముర్ము

**అయోధ్య, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**

అయోధ్యలో కొలువు తీరిన శ్రీరాముడిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం దర్శించుకున్నారు. ఆ క్రమంలో శ్రీరాముడికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ముర్మ అయోధ్య ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఆమెకు యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్, రాష్ట్ర మంత్రి సూర్య ప్రతాప్ షాహి స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా అయోధ్యలోని హనుమాన్ ఘరీ దేవాలయాన్ని వెళ్లి.. హనుమంతుని దర్శించుకున్నారు. అనంతరం అయోధ్యలోని రామ మందిరానికి వెళ్లారు. సాయంత్రం సూర్య మహా హారతి కార్యక్రమంలో ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అనంతరం ముర్ము తిరిగి ఢిల్లీకి పయనమయ్యారు. అయితే అయోధ్యకి వెళ్లిన భారత రాష్ట్రపతుల్లో ముర్ము మూడో వారు. అయోధ్యకు వెళ్లిన తొలి రాష్ట్రపతి జ్ఞానీ జైలు సింగ్. 1983లో భారత రాష్ట్రపతిగా జ్ఞానీ జైలు సింగ్.. అయోధ్యకు వెళ్లారు. స్థానిక హనుమాన్ ఘరీ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక రెండో రాష్ట్రపతి రామనాథ్ కోవింద్. 2021లో ఆయన అయోధ్యలోని రామ్ లల్లాలో రామనాథ్ కోవింద్ సందర్శించుకొని.. ప్రార్థనలు చేశారు. ఇక అయోధ్యను సందర్శించిన మూడో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అయితే అయోధ్య నిర్మాణం తరవాత సందర్శించిన వారిలో ముర్ము తొలి రాష్ట్రపతిగా చరిత్ర కెక్కారు.



## ఎంపిగా గెలిపిస్తే మంత్రిగా సేవలందిస్తా

- ప్రత్యేక హోదా సాధించి తీరుతా
- కడప జిల్లా ప్రచారంలో వైఎస్ షర్మిల

**కడప, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల అధినేతలు క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను కడప ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో మంత్రిని అవుతానని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా సాధిస్తానని స్పష్టం చేశారు. బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలో జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. వైఎస్ఆర్‌కు జగన్ వారసుడు ఎలా అవుతాడని షర్మిల ప్రశ్నించారు. వైఎస్ఆర్ ఆశయాలను ఒక్కటి అమలు చేశాడా? అని అడిగారు. అధికారంలో ఉండి రైతులను అప్పుల పాలు చేశాడని విరుచుకుపడ్డారు. 'వైఎస్ఆర్ హయాంలో వ్యవసాయం పండగ. నేడు రాష్ట్రంలో అప్పు లేని రైతు లేడు. పంట నష్ట పరిహారం అని మోసం చేశాడు. ధరల స్థిరీకరణ నిధి అని ఛీట్ చేశాడు. నిరుద్యోగ బిడ్డలను వంచనకు గురిచేశాడు. 2.35 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని చెప్పి, అధికారం అనుభవించి ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. ఇవ్వాల్టికి రాష్ట్రంలో 2.25 లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి. నేను వైఎస్ఆర్ బిడ్డ.. పులి బిడ్డ. నా గుండెలో దమ్ముంది. న్యాయం కోసం ఎంపీగా పోటీ చేస్తున్నా. మళ్ళీ నిందితుడికి ఎంపీ సీట్ ఇవ్వడం అన్యాయం. మీరు న్యాయం వైపు ఉంటారా ? అన్యాయం వైపు ఉంటారో కడప గడ్డ ప్రజలు ఆలోచన చేయాలి. నేను పుట్టింది ఇక్కడే...ఇది నా గడ్డ. ఇక్కడే ఉంట.. ప్రజా సేవ చేస్తా అని' వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కడప ఎంపీగా అనాడు వైఎస్ఆర్ పని చేశాడు. వైఎస్ వివేకా కూడా ఎంపీగా గెలిచారు. ఇప్పుడు వైఎస్ఆర్ బిడ్డ కడప ఎంపీగా పోటీకి దిగింది. వైఎస్ వివేకాను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి. హత్య జరిగిన సమయంలో మాకు ఈ విషయం తెలియదు. సీబీఐ ఆధారాలు చూపించిన తర్వాత నమ్మాల్సి వచ్చింది. అన్ని ఆధారాలు అవినాష్ రెడ్డి హత్య చేశాడు అని చెబుతున్నాయి. అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా కర్ఫ్యూ సృష్టించారు. సీబీఐకి సహకరించకుండా అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా చూశారు అని' తేల్చి చెప్పారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయగలరా

- సిఎం రేవంత్‌వి వ్యర్థ ప్రయత్నాలు
- తెలంగాణ భవన్ మేడు వేడుకల్లో కెటిఆర్

**హైదరాబాద్, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెమటబొట్టే చరిత్రకు ఆధారం అని అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. శ్రామికులే చరిత్ర నిర్మాతలు.. కార్మికులే సంపద సృష్టికర్తలు.. శ్రమైన జీవన సౌందర్యానికి సమానమైనది ఏది లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ఎనలేనిది. సకల జనుల సమ్మెలో సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ చేయడంతో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. వారు తమ సత్తా చాటారు. ఆ తర్వాత ఆర్టీసీ కార్మికులు నిరవధికంగా అండగా నిలిచారు. పబ్లిక్ సెక్టార్‌లో పని చేసే కార్మికులు కూడా తమ విధులను బహిష్కరించి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు అని కేటీఆర్ గుర్తు చేశారు. అనేక పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణలో అద్భుతాలు జరిగాయి. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు. చిన్నచితకా పని చేయలేదు. కాళేశ్వరం నిర్మించాం. కాళేశ్వరం నిర్మాణంలో వేలాది మంది కార్మికుల శ్రమ ఉంది. తాజ్‌మహల్‌ను తలదన్నేలా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నిర్మించాం. అందులోనూ మన కార్మికుల శ్రమ ఉంది. అద్భుతమైన యాదాద్రి నిర్మాణంలో వందలాది కార్మికుల శ్రమ ఇమిడి ఉంది. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే కాళేశ్వరం కూల్చేయాలి. యాదాద్రి ఆలయం, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి వాటిని కూల్చేయాలని కేటీఆర్ తెలిపారు. వీటన్నింటికి మించి తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలి. ఎందుకంటే తెలంగాణ అంటేనే గుర్తొచ్చేది కేసీఆర్. ఇక ఈయన మళ్లా తన పాత బాస్‌తో మాట్లాడుకుని అటుఇటు చేసి కలుపుకుంటే తప్ప కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసే సత్తా రేవంత్ రెడ్డికి కానీ ఆయన ప్రభుత్వానికి గానీ లేదు. ఆ విషయంలో మనకు రెండో అభిప్రాయం అవసరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.



## కండువా కప్పుకోని వలంటీర్లు ఇంటి ముఖమే

- వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ హుకూం

**శ్రీకాకుళం, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**

వలంటీర్లు వైకాపా కండువా కప్పుకోవాల్సిందేనని వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసిపి కండువా వెయ్యని, రాజీనామా చెయ్యని వాలంటీర్ మే 5 వ తారీఖు అనంతరం ఉండరని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ కండువా వేసుకుని రాజీనామా చేసి తాను చెప్పిన విధంగా నడుచుకుంటారో.. ఆ వాలంటీర్ మాత్రమే కొనసాగుతాడని ఆయన కుండ బద్దలు కొట్టారు. ఇప్పటీ వరకు రాజీనామా చెయ్యకుండా.. పార్టీ కండువా వేసుకోకుండా ఉండే వాలంటీర్ ఉంటే.. వారు మనకు పని చెయ్యరని చెప్పారు. ఆ క్రమంలో వారిపై దృష్టి సారించామని దువ్వాడ శ్రీనివాస్ తెలిపారు. అలాంటి వాలంటీర్లు.. ఎవరైనా రాజీనామా చెయ్యకుండా ఉంటే.. ఈ రోజే రాజీనామా చెయ్యాలని లేదా మే 3వ తేదీ లోపు రాజీనామా చేయాలని ఈ సందర్భంగా ఆయన హుకుం జారీ చేశారు. అలా రాజీనామా చెయ్యని వాలంటీర్ మనకు అక్కర లేదని.. అలాంటి వాడి అవసరం కూడా లేదన్నారు. అయితే అతడి స్థానంలో మరొకరు వస్తారని తెలిపారు. ఈ పదిరోజులు ఎన్నికల్లో ఎవడు పని చేస్తే వాడే మనకు తర్వాత కాలంలో వాలంటీర్‌గా కొనసాగుతాడని వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మోసాలు చేయడమే చంద్రబాబు నైజం

- బాబుకు ఓటేస్తే పథకాలకు మంగళం పాడినట్లే
- ఈ ఓటు మీ తలరాతు మార్చేదని సూచన
- బొబ్బిలిలో బెల్లానకు మద్దతుగా జగన్ రోడ్ షో



**విజయనగరం, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**

కుర్చీలు లాక్కోవడం, వెన్నుపోటు పొడవడం, మోసం చేయడం, మనషుల్ని చంపేయడం.. ఇదే చంద్రబాబు రాజకీయమని, అలాంటి చంద్రబాబుకి ఓటేయమని అడిగే అర్హత ఎక్కడ ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. బుధవారం ఉదయం బొబ్బిలి మెయిన్ రోడ్ సెంటర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని సీఎం జగన్ ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటేస్తే పథకాల కొనసాగింపు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాల ముగింపు. మళ్లీ మోసపోవడం ఖాయం. ఈ ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకునేందుకు వేసే ఓటు కాదు.. ఈ ఓటుతో మీ తలరాతలు మారుతాయి. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించేవే ఈ ఎన్నికలు. పథకాల కొనసాగింపును నిర్ణయించేవి ఈ ఎన్నికలు.. చంద్రబాబు మాటలు ఆయన దిగజారుడుతనాన్ని తెలియజేస్తున్నాయి. అయ్యా చంద్రబాబూ.. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్సార్, ఆ మహానేతకు వచ్చిన ప్రజాదరణను ఓర్వలేక అసెంబ్లీ సాక్షిగా 'నువ్వు ఆ గాలిలోనే కలిసిపోతావ్' అని అన్నమాటల్నినేను మరిచిపోలేను. నాడు నా తండ్రిని, నేడు నన్నూ.. ఈ ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనలేక నువ్వు మాట్లాడే మాటలు.. నీ నేర ప్రవృత్తికి అద్దం పడుతున్నాయి. బాబు మెంటల్ హెల్త్ ఏ స్థాయిలో ఉందో ప్రజలంతా అర్థం చేసుకోవాలి. కానీ, చంద్రబాబు అనుకుంటే జగన్ చనిపోడు.. జగన్‌ను ప్రజలే రక్షించుకుంటారు. అవ్వాతాలు, అక్కాచెల్లెమ్మల ప్రార్థనలు, దీవెనలే నాకు శ్రీరామరక్ష.వలంటీర్ల ద్వారా మళ్లీ సంక్షేమం కొనసాగాలన్నా, వైద్యం ఆరోగ్య సేవలు.. రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలన్నా.. ఫ్యాన్ గుర్తును రెండుసార్లు నొక్కాలి. 175కి 175 ఎమ్మెల్యే స్థానాలు, 25 ఎంపీ స్థానాలు వైఎస్సార్‌సీపీకే రావాలి. దేశంలో ఎన్నడూ జరగని విధంగా, రాష్ట్రంలో మునుపెన్నడూ చూడని రీతిలో 175 ఎమ్మెల్యే, 25 ఎంపీ స్థానాలు.. మొత్తం రెండొందల స్థానాలకు ఏకంగా 100 స్థానాలు.. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు పోటీకి దిగుతున్నారు. సామాజిక న్యాయం ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోండి. వైఎస్సార్‌సీపీ తరఫున బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎస్. వెంకట చిన అప్పలనాయుడు పోటీ చేస్తున్నారు. ఆయన్ని గెలిపించి సామాజిక న్యాయాన్ని గెలిపించాలి. విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌లను గెలిపించాలని ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రజలకు పిలుపు ఇచ్చారు.



## జగన్ పాలన నుంచి విముక్తే నా లక్ష్యం

- కూటమి ప్రభుత్వంతో బంగారబాట వేస్తాం
- మళ్లీ అధికారంలోకి వస్తే ఉన్న భూములు లాక్కుంటారు
- మండిపేట ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్

**అంబేద్కర్ కోనసీమ, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**



మన అభిమాన హీరో చిరంజీవినే అవమా నించిన జగన్ ఇంటికి పంపే ఎ్ వ ు య్ ు ం ఆసన్నమైందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ దుర్మార్గ పాలన నుంచి ఏపీకి విముక్తి కల్పించాలన్నదే తన బలమైన లక్ష్యమని జనసేన పవన్‌కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండపేటలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం చేసే రైతు నష్టాల్లో ఉన్నాడని.. గంజాయి పండించే వైకాపా నేతలు లాభాల్లో ఉన్నారని వ్యాఖ్యానించారు. ద్వారంపూడి కుటుంబం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. దశాబ్దం నుంచి తనను చాలా రకాలుగా ఇబ్బందిపెట్టారని.. ప్రజాసంక్షేమం కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటానని చెప్పారు. పట్టాదారు పాస్‌పుస్తకాలపై ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉండాలి. ప్రధానిగా మోదీ ఉన్నందున పాస్‌పోర్టుపై ఆయన ఫొటో లేదే అని అన్నారు. వైకాపాకు ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గాలిలో దీపమే. మన ఆస్తి పత్రాలపై జగన్ హక్కు ఏంటని నిలదీయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గంజాయి గూండాలను ఉక్కు పాదంతో నలిపేస్తాం. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తాం. వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందిస్తాం. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తాం. దళారుల దోపిడీ అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపడతాం. సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను పంచాయతీలకే కేటాయిస్తాం. ప్రతిపక్షం కూడా లేకుండా కూటమి పార్టీలను గెలిపించాలని పవన్ కోరారు. బుధవారం మండపేట బహిరంగ సభలో జనసేనాని మాట్లాడుతూ... ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తామని.. రైతాంగానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు నేరుగా పంచాయతీలకు కేటాయిస్తామన్నారు. పోలీస్, రెవిన్యూ వ్యవస్థలను ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. జగన్ నాయకత్వంలో ద్వారంపూడి కుటుంబం రాష్ట్ర సంపదను దోచేస్తుందని ఆరోపించారు. 2014లో టీడీపీ, బీజేపీకి జనసేన మద్దతు ఇవ్వటం వల్ల ప్రభుత్వం ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. కులాల్ని దాటి వెళ్ళకపోతే రాష్ట్రం నాశనం అయిపోతుందన్నారు. తోట త్రిమూర్తులు, పిల్లి బోస్‌లు రాజకీయ శత్రువులని.. ఇప్పుడు రాజకీయ అవసరాలు కోసం కలిసిపోయారన్నారు. తోట త్రిమూర్తులు జనసేనలోకి రావటం లేదని స్పష్టం చేశారు. ద్రాక్షారామలో కాపు కళ్యాణమండపం నిర్మాణం చేపడతామని చెప్పి.. స్థలం కాజేసి రెండేళ్లుగా కళ్యాణమండపం నిర్మించలేదన్నారు. ఏపీని జగన్ పాలన నుంచి విముక్తి చేయాలన్నారు. గంజాయి పండించే వైసీపీ నేతలు లాభాల్లో ఉన్నారన్నారు. మూడు వేల మంది కౌలు రైతులు చనిపోయారని.. పంట నష్టం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు 920 కోట్లు నష్టపోయారని తెలిపారు. మండపేట నియోజకవర్గంలో నాలుగు ఇసుక రీచ్‌లు నుంచి జగన్ నెలకు రూ.10 కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. క్లాస్ వార్ అంటున్న జగన్ అందరి సంపద దోచుకుంటున్నారన్నారు. ధైర్యం లేని సమాజం చచ్చిపోతుందన్నారు. ద్వారంపూడి, తోట త్రిమూర్తులు మండపేటలో ఒక స్కూల్ మూయించివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో ఉంటే ఒక్కొక్కరిని తొక్కి నారతీసేస్తా' అంటూ జనసేన అధినేత పవన్ హెచ్చరించారు.

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం

- భూములు గుంజుకునే దుష్ట ఆలోచన చంద్రబాబుదే
- జగన్ ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలకు తెలుసు
- భూమిమీద హక్కుల కోసమే రీ సర్వే చేయించా
- చంద్రబాబుకు ఓటేస్తే మోసపోవడం ఖాయం
- పాయకరావు పేట సభలో సిఎం జగన్

**అనకాపల్లి, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై కూడా చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జగన్ భూములు ఇచ్చేవాడే కానీ.. భూములు తీసుకునే వాడు కాదు. భూములపై సర్వహక్కులు కల్పించడమే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్.. భూములపై సమగ్ర సర్వే చేయించి.. వారికే హక్కులు కల్పిస్తున్నామని సీఎం జగన్ అన్నారు.అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, జగన్ ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. అసలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి బాబుకు తెలుసా?. మీ భూముల మీద మీకు సర్వహక్కులూ కల్పించడమే ఈ యాక్ట్ ఉద్దేశ్యం. 100 సంవత్సరాల క్రితం బ్రిటిషర్లు ఉన్నప్పుడు సర్వే జరిగింది. ఆ తర్వాత సర్వే జరగలేదు. గ్రామ సచివాలయాల్లో 15 వేల సర్వేయర్లను పెట్టించి ఇలా సర్వే గతంలో ఎవ్వరూ చేయించలేదు. ఆ సర్వే లేక భూములన్నీ సబ్ డివిజన్ జరక్క, భూముల కొలతలు సరిగ్గా లేక అమ్ముకోడానికి కొనుక్కోడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోర్టుల చుట్టూ, రెవెన్యూ అధికారుల చుట్టు తిరుగుతూ, డబ్బులు ఇచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి మార్చాలి అని ప్రతి ఒక్కరి భూమి మీద సంపూర్ణ హక్కు ఇవ్వాలని ప్రతి గ్రామంలో రీ సర్వే చేయించాం' అని సీఎం వివరించారు. వాళ్ల భూముల మీద సర్వ హక్కులూ వాళ్లకి ఇవ్వడానికి బౌండరీస్ నాటించి, రికార్డులన్నీ అప్డేట్ చేసి ఆ పత్రాలన్నీ రిజిస్ట్రేషన్ చేసి మళ్లీ రైతులకు ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. ఇంత గొప్ప కార్యక్రమానికి చేతనైతే మద్దతు పలకాలి కానీ దాని మీద కూడా దుష్ప్రచారాలు జరుగుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు, బాబు మోసాలకు మధ్య జరిగే యుద్ధం ఇది. మే 13న కురుక్షేత్ర యుద్ధం జరగబోతుంది, విలువలకు, విశ్వసనీయతకు ఓటేయడానికి మీరంతా సిద్ధమేనా?. చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ మోసపోవడమే. ఎన్నికల్లో మీరు వేసే ఓటే పేదల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. 59 నెలల్లో విప్లవాత్మక పాలన చేయడంతో చంద్రబాబుకు మన మీద పిచ్చి కోపం వస్తోంది. మీ జగన్ మంచి చేశాడని చంద్రబాబుకు కోపమొస్తుందని సీఎం జగన్ ధ్వజమెత్తారు. అవ్వాతాతలకు ఇంటివద్దే పెన్షన్ ఇవ్వడం విప్లవం అవునా?కాదా?. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం విప్లవాత్మక మార్పు. ఉన్నత చదువుల కోసం విద్యాదీవెన, వసతి దీవెన.. పిల్లలను బడులకు పంపే తల్లులకు అమ్మఒడి పథకం.. అక్కా చె÷-లలెమ్మల కోసం ఆసరా, చేయూత, సున్నావడ్డీ.. 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్కా చె÷-లలెమ్మల పేరుపై రిజిస్ట్రేషన్.. మహిళల రక్షణ కోసం దిశా యాప్ తీసుకొచ్చాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. రైతన్నకు తోడుగా పెట్టుబడి సాయం విప్లవాత్మక మార్పు. పగటిపూటే 9 గంటల పాటు ఉచిత విద్యుత్ విప్లవాత్మక మార్పు. సకాలంలోనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ విలేజ్ క్లినిక్ విప్లవాత్మక మార్పు. ఫ్యామిలీ డాక్టర్ విప్లవాత్మక మార్పు. పేషెంట్ విశ్రాంతి సమయంలో ఆర్థిక సాయం విప్లవాత్మక సాయం. గ్రామ స్వరాజ్యానికి అర్థం చెప్తూ గ్రామ, వార్డు సచివాలయాలు. వాలంటీర్ వ్యవస్థతో పౌర సేవలందిస్తున్నాం' అని సీఎం చెప్పారు. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేయడం ఓ విప్లవం. అబద్ధాలు, మోసాలకు చంద్రబాబు రెక్కలు కడుతున్నాడు. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా?. పేదల పక్షాన మీ బిడ్డ జగన్ నిలబడ్డాడు. చంద్రబాబు పక్షాన దత్తపుత్రుడు, ఎల్లో మీడియా, కుట్రలు.. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలతో పెన్షన్‌ను అడ్డుకున్నాడు. 14 ఏళ్లలో బాబు ఏనాడూ అవ్వాతాతలను పట్టించుకోలేదని అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు. మీ ఓటు.. ఐదేళ్ల భవిష్యత్..వంచనతో బాబు.. మంచితో జగన్ ఎన్నికలకు వెళ్తున్నాం. జగన్‌కు ఓటేస్తే.. సంక్షేమ పథకాలు కొనసాగింపు..బాబుకు ఓటేస్తే.. పథకాలు ముగింపే.బాబును నమ్మడమంటే కొండ చిలువ నోట్లో తల పెట్టడమే. చంద్రబాబు వంచన చేస్తే.. మీ జగన్ మంచి చేశాడు' అని సీఎం పేర్కొన్నారు.ఏపీలో వైసీపీహయాంలో విప్లవాత్మక పాలన కొనసాగించామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువచ్చామని, నాడు నేడు విద్యా కానుక, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం, పిల్లల చేతిలో ట్యాబ్‌లు, తరగతి గదిలో డిజిటల్ బోధన, ఫీజు రియింబర్స్‌మెంట్, 93 శాతం విద్యా దీవేన విద్యావసతి కింద సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 25 లక్షలు పెంచామని తెలిపారు. అమ్మ ఒడి పథకాన్ని గతంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మహిళలకు సున్నా వడ్డీ

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే సంబరాలు

- కార్మిక చట్టాలను కాపాడుకుందాం

**పెబ్బేరు, మే 01 (పీపుల్స్ మోటివేషన్):**

పెబ్బేరు మండల కేంద్రంలో మే డే కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు,జెండాను హమాలీ యూనియన్ ఆంజనేయులు ఎగురావేయడం జరిగింది. తుఫాన్ డ్రైవర్స్ యూనియన్, ఉషన్న మున్సిపల్ యూనియన్, అధ్యక్షులు రాములు, పలు సంఘాల అధ్యక్షులు మేడే పండుగను జరుపుకున్నారు ఈ సందర్భంగా,సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, సిపిఎం మాజీ ఎంపీటీసీ జి బాలయ్య, శాఖ కార్యదర్శి పెద్దకాజా, మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా దేశంలోని చికాగో ప్రాంతంలో లక్షలాదిమంది పనిచేస్తున్న సందర్భంలో మాకు 12 గంటల పని దినం వద్దు, ఎనిమిది గంటల పని దినం కల్పించాలని లక్షలాది మంది కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విరోచితమైనటువంటి పోరాటం నడుపుతున్నటువంటి సందర్భంలో అప్పటి ప్రభుత్వం కార్మికులపై పోలీసులతో కాల్పులు జరిపి వేలాది మంది కార్మికుల ను పొట్టన పెట్టుకోవడం జరిగింది పోలీసులు జరిపిన కాల్పుల్లో కార్మికుల రక్తంతో తడిసిన గుడ్డను ఎర్రజెండాగా రూపం తరం చేసుకొని ,ప్రపంచ కార్మికులారా ఏకంకండి... అని నినాదం ఇవ్వడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రపంచ దేశాలలో పని గంటలపై కార్మికులు పెద్ద ఎత్తు నా పోరాటాలు చేస్తూ వచ్చారు కావున చికాకు అమరవీరుల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. కార్మిక చట్టాలను అమలు చేయుటకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు,మండల నాయకులు రాములు రాజు, గంగాధర్,మున్సిపల్ యూనియన్ నాయకులు అయూబ్ రంజిత్ రాజు బాలయ్య గంగన్న కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా మే డే వేడుకలు

- నెక్కొండలో కామ్రేడ్ లక్ష్మయ్యకు ఘన నివాళి



**నెక్కొండ, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**



నెక్కొండ మండలంలో బుధ వారం మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించి అరుణ పతా కాలను ఎగురవేశారు. మండల కేం ద్రంలో స్థానిక హైస్కూల్ కూడలిలో దివంగత ప్రముఖ కమ్యూనిస్టు నేత స్వర్గీయ కామ్రేడ్ బూర్గుపల్లి లక్ష్మయ్య స్మారక స్థూపం ఎదుట సిపిఎం,ఎం సిపిఐ పార్టీల నేతలు ఎర్ర జెండాలను ఎగురవేసి నివాళులర్పించారు. నెక్కొండ ప్రాంతంలో బూర్జువా భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాలకు అండగా బడుగు బలహీన వర్గాల పోరాటంలో మమేకమై తుదిశ్వాస విడిచే వరకు ఆయా వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచారని సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సిఐటియు గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుఈదునూరి వెంకన్న , అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఈదునూరి యాకూబ్ లు అన్నారు .ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలిపెట్టి మూడు దశాబ్దాలపాటు వామపక్ష ఉద్యమంలో మమేకమై రాజీలేని పోరాటాలు ఎన్నో చేశారన్నారు. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినప్పటికీ బడుగు బలహీనవర్గాల కోసం చివరిదాకా పనిచేసిన లక్ష్మయ్య వ్యక్తిత్వం చిరస్థాయిలో నిలుస్తుందన్నారు.వారి స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష సంఘాల నాయకులు, ఎంఆర్పిఎస్ నాయకులు, గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘ నాయకులు సురేష్, మధుసూదన్, వద్దూరి కుమారస్వామి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీరంగాపూర్‌లో మేడే ను ఘనంగా నిర్వహించిన మండల కార్మికులు



**శ్రీరంగాపూర్ /వనపర్తి, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర “మేడే” సందర్భంగా సిఐటియు జెండావిష్కరణ కార్యక్రమాన్ని శ్రీరంగాపూర్ మండల కార్మికులు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్వాడీ ఉద్యోగులు, ఆశావర్కర్లు, ఆటోడ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాక




**శ్రీరంగాపూర్/ వనపర్తి, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉదయం 6:00 గంటలకు శ్రీరంగాపూర్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మార్నింగ్ వాకింగ్ చేస్తూ గ్రామంలో అన్ని వీధులు తిరుగుతారు మిత్రులందరు పెద్ద మొత్తంలో హాజరు కావలసిందిగా మనవి ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఒక ప్రకటనలో తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ భం భం స్వామి గంధము



**పత్తికొండ, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ పట్టణంలోని చెరువు కొండపై వెలసిన శ్రీ భం భం స్వామి వారి గంధం కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకొని ముస్లిం వీధిలోని జెండా చావిడి వద్ద నుంచి కొండపై స్వామివారి సన్నిధికి జెండాలు (నిషాని) లు తీసుకెళ్లారు. అనంతరం స్వామివారి సన్నిధిలో హఫీజ్ మహబూబ్ బాషా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. రాత్రి ముస్లిం వీధిలోని జండా చావిడి వద్ద అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. గురువారం భం భం స్వామి వారి ఉరుసు మహోత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని దర్గా నిర్వాహకులు కోరారు.



## పదవ తరగతిలో 10/10 సాధించిన గూడెం తేజస్విని సన్మానించిన ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్ /వనపర్తి, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన గూడెం బాలకృష్ణ కూతురు గూడెం తేజస్విని నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 10/10 సాధించిన అమ్మాయిని వనపర్తి శాసనసభ్యులు తుడిమేగా రెడ్డి గారు తేజస్విని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వహీద్ పాల్గొనడం జరిగింది.

## ప్రచారంలో పాల్గొన్న బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

- విజయ సంకల్ప యాత్రలో కమల పువ్వు పై ఓటు వేయాలని పిలుపు



**పెబ్బేరు, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

విజయ సంకల్ప యాత్రలో భాగంగాపెబ్బేరు రూరల్ మండలంలో ప్రచారం చేసిన, భారతీయ జనతా పార్టీ బలపర్చిన ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, గ్రామాలలో భారతీయ జనతా పార్టీకి కమలం పువ్వు గుర్తుకుఓటు వేసి గెలిపించాలని వివిధ గ్రామంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్కర్నూల్ ఎంపీగా నేను గెలిస్తే పెబ్బే రూరల్ మండలంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తానని ఈరోజు నరేంద్ర మోది ని,మూడోసారి ప్రధాని కావడానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఏ గ్రామం వెళ్ళినా నన్ను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజలు ఆదరిస్తున్నారని ఎంపీగా గెలిచిన తర్వాత ప్రజల రుణం తీర్చుకుంటానని ముఖ్యంగా యువత భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గ చూపుతున్నారని స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి ప్రధానిగా మోడీని గెలిపించాలని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్ రెడ్డి వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, మింట్పల్లి మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గౌని వేమారెడ్డి, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, మండల అధ్యక్షుడు నారాయణ,మాజీ మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్, మండల ఉపాధ్యక్షులు దేవేందర్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు మండల కార్యకర్తలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకున్న పోతుగంటి భరద్ ప్రసాద్

- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రావుల రవీంద్రనాథ్ రెడ్డి



**శ్రీరంగాపూర్/ వనపర్తి, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల్ భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ శ్రీరంగపూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీ రావుల రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోడీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ గా పోతుగంటి భరత్ ప్రసాద్ నీ గెలిపించి నరేంద్ర మోడీ కి బహుమతి ఇచ్చి ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ గారిని గెలిపిద్దాం అని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# వివిధ గ్రామాల్లో టీడీపీఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం







- జన ప్రభంజనంలో ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్న వీరభద్ర గౌడ్

**దేవనకొండ, మే 01(పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం విస్తృతంగా ఎన్నికల ప్రచారం లో భాగంగా నల్లచెలిమిల, తువదొడ్డి, ఎం.కె. కొట్టాల, గుండ్లకొండ, గుడిమిరళ్ల, బంటుపల్లి, చెల్లెలచెలిమాల, బేతపల్లి, బండపల్లి, పి.కోటకొండ, దుప్పనగుర్తి ఎన్నికల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పర్యటించిన గ్రామలలో ప్రజలు టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతూ పూల మాలలతో మరియు శాలువులతో సత్కరించి తమ గ్రామాల్లోకి ఆహ్వానించడం జరిగింది. ఆలూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ రాష్ట్ర కార్యదర్శి బుజ్జమ్మ జనసేన ఇన్చార్జి వెంకప్ప, బిజెపి ఇన్చార్జి వెంకటరాముడు , మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ప్రజలకి అభివాదం చేస్తూ, ధన్యవాదాలు తెలిపారు. ఇంటింటి ప్రచారంలో జనం మెచ్చిన యువనేతకి జనం నీరజనం పలికారు. హలో ఏపీ... బాయ్ బాయ్ వైసిపి.. అంటూ ఉత్సాహంగా ప్రసంగించారు. గ్రామలలో ప్రజల సమస్యలు అడిగి తెలుకున్నారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే, తమ సమస్యలను తీరుస్తామని అని తెలిపారు. సైకిల్ గుర్తుకి ఓటు వేసి, వేయిం అధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. దేవనకొండ మండలంలో వివిధ గ్రామాల ఎన్నికల ప్రచారం లో భాగంగా మాట్లాడుతూ..బాబు ని మళ్ళీ రప్పిద్దాం అంటూ నినాదం ప్రతి ఇంటికి తిరుగుత టిడిపి కూటమి గెలవాలి ప్రజల తలరాతలు మారాలి అంటూ టిడిపి కూటమిచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలు టాప్ 25 హామీలు హామీల గురించి ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ 25 హామీల గురించి వివరించడం జరిగింది ఈ 25 హామీలు ప్రజల బ్రతుకులను మార్చేస్తాయని తెలియజేశారు. ఈ 25 హామీల్లో నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ వృద్ధులకు నాలుగు వేలపించును మరియు వికలాంగులకు 6000 పింఛను, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సుప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, తల్లి వందనం కింద 15000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మరియు ఉచిత ఇసుక పంపిణీ మరియు వాలంటరీల గౌరవేతనం 10000, అన్న క్యాంటీన్ ను తొలగించినా వాటిని మళ్ళీ పునర్ ధరించి అన్న క్యాంటీన్లు భూ హక్కు చట్టం రద్దుచేసి చేయడం, ప్రతి ఇంటికి కుళాయి నీరు సిసి రోడ్లు, బీసీ రక్షణ చట్టం, ఈ విధంగా ప్రతి ఒక్క హామీని ప్రజలకు వివరించడం జరిగింది. తమ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అందరూ పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాఘవ డ్యాన్స్ అకాడమీ ప్రారంభోత్సవం

- మాస్టర్ తరుణ్ బ్రిలియంట్ గ్రామర్ స్కూల్లో



**పెబ్బేరు, మే 01(పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేర్ కేంద్రంలోని 15 సంవత్సరాల నుండి వేసవికాలంలో నృత్యం, విద్యార్థులకు నేర్పిస్తూ ఎంతోమందికి నృత్యం నేర్పించిన రాఘవ డాన్స్ అకాడమీ, ఈ వేసవికాలంలో బ్రిలియంట్ గ్రామర్ స్కూల్లో ప్రారంభించినందున సంతోషంగా ఉందని రాఘవ డాన్స్ అకాడమీ మాస్టర్ తరుణ్ తెలిపారు . ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ జాయివి జార్జ్, రవీందర్ రాఘవేందర్ రెడ్డి, పెబ్బేరు పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, మా మిత్ర బృందం వడ్డే రమేష్, కళ్యాణ్ , జ్యోతిష్,అంజి ,కర్ణాకర్, డ్యాన్స్ తరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సమక్షంలో**



**పెబ్బేరు, మే 01 (పీపుల్స్ మోటివేషన్) :**

పెబ్బేరు మండల పరిధిలో బునాదిపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వనం మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో 70 మంది నాయకులు కార్యకర్తలు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, స్థానిక నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి లోని ఎమ్మెల్యే మేఘారెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వీరికి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డికాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండలం నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతయ్య మైమూద్ హ, రాములు యాదవ్, శ్రీరంగపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు పాల్గొన్నారు.

## పత్తికొండ జడ్జి దివ్య బదిలీ

- ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన న్యాయవాదులు




**పత్తికొండ, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వి.దివ్య తన విధి నిర్వహణలో అంకితభావం తో పనిచేసి, ప్రజలకు మెరుగైన న్యాయసేవలు అందించారని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రంగస్వామి అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా, పత్తికొండ జడ్జి దివ్య నందికొట్కూరు కు బదిలీ అయి వెళ్తున్న సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. జడ్జి దివ్య ని న్యాయవాదులు శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్తికొండ కోర్టులో జడ్జి దివ్య గత రెండున్నర సంవత్సరాలుగా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. న్యాయవాదులతో పాటు కోర్టు సిబ్బందితో ఒక కుటుంబ సభ్యురాలిగా కలిసి పోయేవారని తెలిపారు. బదిలీ పై వెళ్తున్న జడ్జి దివ్య భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం జడ్జి దివ్య మాట్లాడుతూ... పత్తికొండ కోర్టు లో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అందించిన సహకారం మరువలేనిది అన్నారు. బదిలీపై వెళ్లడం బాధాకరమని అని, ఇక్కడి జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు అందించిన సహకారం జీవితాంతం గుర్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు రవి, సహాయ కార్యదర్శి వాసుదేవ, న్యాయవాదులు ఎల్లారెడ్డి, మైరాముడు, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు, రమేష్ బాబు, మల్లికార్జున, నాగేష్, నరసింహయ్య, సురేంద్ర, కృష్ణయ్య, బాలబాష, జటంగిరాజు, దామోదర ఆచారి, నాగలక్ష్మయ్య, జటంగి రాజు, ప్రసాద్ బాబు, నారాయణస్వామి, వెంకటేశ్వర్లు, రవి ప్రకాష్, సుధాకృష్ణ, చిన్న మునెయ్య, భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, మధు, నాగరాజు, హరి, రజాక్, నాగభూషణం, రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల హరి చక్రపాణి రెడ్డి తనదైన శైలిలో వైసిపి ఎన్నికల ప్రచారం

- వైసిపి జిల్లా సీనియర్ నాయకులు కోట్ల హరిచక్రపాణి రెడ్డి



**దేవనకొండ, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలో బుధవారం కోట్ల హరి చక్రపాణి రెడ్డి తనయుడు తరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏక చక్రాధిపత్యంతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి పేదల ప్రభుత్వం, సిఎం జగన్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని వైసిపి జిల్లా సీనియర్ నాయకులు కోట్ల హరిచక్రపాణి రెడ్డి అన్నారు. జగనన్న ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని అన్నారు. పేదలు ఆత్మాభిమానంతో తమ పిల్లలను గౌరవ ప్రథమంగా కార్పొరేట్లకు ధీటుగా నిలిచే ప్రభుత్వ బడులకు పంపిస్తున్నారు. దీనికి కారణం వైసిపి ప్రభుత్వమని పేర్కొన్నారు. నమ్మించి నట్టేట ముంచడం తమ వైసిపి పార్టీ నైజం కాదని, పేదల పక్షపాతిగా ఉంటూ వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పాటు పడుతూనే ఉంటామని వైఎస్ఆర్సిపి అధినేత, ముఖ్యమంత్రి జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టో మరోసారి రుజువు చేసిందని అన్నారు. వృద్ధులకు 3500 చేస్తామని చెప్పడం అవ్వ,తాతలపై ఉన్న అభిమానాన్ని మరోసారి చాటి చెప్పారని తెలిపారు. అమ్మ ఒడి పెంపు, రైతు భరోసా పెంచుతూ చేయూత సహాయాన్ని రెట్టింపు చేస్తూ కొనసాగించడం వల్ల రైతులు, మహిళలు ఆర్థికంగా నిలదుక్కుకుంటారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో అమలుకు సాధ్యం కానీ విధంగా హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు దొంగ బుద్ధి గమనించి మే 13 తారీఖున జరిగే ఎన్నికలలో ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



## స్వర్గయ డాక్టరు ఘని అతవల్లకి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించిన పీహెచ్సీ వైద్య సిబ్బంది





**దేవనకొండ, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

బుధవారం దేవనకొండ మండల పరిదిలోని తెర్మికల్ పీహెచ్సీ పనిచేయచున్న డాక్టరు ఘనీ ఆతవుల్ల ఈ మధ్యనే పరమా దించిన సందర్భంగా దేవనకొండ పీహెచ్సీ లో ఆయనకు ఈ రోజు స్థానిక మండల వైద్య సిబ్బంది ఆయన చిత్ర పటం నకు పులమాల చేసి ఘనంగా శ్రద్ధాంజలి తెలిపారు. ఇందు సందర్భంగా ఆయన పీహెచ్సీ కి చేసిన సేవలు గూర్చి కొనియాడారు ఇందులో డాక్టర్లు విజయ బాస్కర్ కళ్యాణ్ అరున్ జ్యోతి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి జయలక్షి రంగస్వామి శ్రీధర్ హమ మంతమ్మ మరియు ఎఎన్ఎం లు ఎమ్ఎల్హెపీలు ఆశలు ఫాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన యువకులు

**కల్లూరు, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**



కల్లూరు పట్టణము 34, 35, 36వ వార్డుల నుంచి సుధీర్ ,కార్తీక్ ,ఫరూక్, శివ, ఇంద్ర ,తరుణ్, రాము, అమర్, సురేంద్ర తో పాటు 150 మంది యువకులు బుధవారం నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గౌరు వెంకటరెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ టిడిపి ,జనసేన బిజెపి ,కూటమి అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, వానించే విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, లక్కీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

గురువారం । మే । 02 । 2024




# కార్మిక సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం...ఏఐటీయూసీ

- **138వ మే డే సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఎగరవేసిన ఏఐటియుసి హమాలి కార్మికుడు బీ. దస్తగిరి**

**దేవనకొండ, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

138 వ మేడేను దేవనకొండ క్రాస్ రోడ్డు టర్నింగ్ నందు ఏఐటీయూసీ కార్యాలయం ముందు ఏఐటీయూసీ మండల నాయకులు గంగన్న, బడసాహెబ్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఏఐటియుసి అరుణ పతాకాన్ని హమాలీ కార్మికుడు బోయ దస్తగిరి ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు ఎం.నరసారావు హాజరై వారు మాట్లాడుతూ... కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు 1886 మే 4వ తేదీన అమెరికాలోని చికాగో నగరంలో హేగ్ మార్కెట్ సెంటర్లో 8 గంటల పని దినాల కోసం కార్మికులు ర్యాలీ నిర్వహిస్తున్న వారి పై జరిగిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు చనిపోవడం జరిగిందని వారి త్యాగాలకు గుర్తుగా రక్తంలో తడిచిన గుడ్డను జెండాగా చేసుకుని మేడే ని అప్పటినుంచి జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించడం జరిగిందని అప్పటినుంచి ఇప్పటివరకు కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐటియుసి అన్నారు భారతదేశ స్వతంత్రం కోసం 8 గంటల పని దినాల కోసం 44 కార్మిక చట్టాలు సమాన పనికి సమాన వేతనం బాల కార్మికుల చట్టం అనేక చట్టాలు సాధించడంలో అలుపెరుగని పోరాటం చేసిందని గుర్తు చేశారు ఇప్పుడున్న ప్రభుత్వాలు కార్మిక చట్టాలను తుంగలేక తొక్కి కార్మికుల కు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులైన ఆటో హమాలీ స్కీమ్ వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ, హమాలీ , ఆటో సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చిన్న పెద్దయ్య రంగయ్య మల్లికార్జున మురళి రవికుమార్ రామంజి కోదండ నరేష్ మురళి నాగేంద్ర వెంకటరాముడు రామాంజనేయులు ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.




# కురువలంతా ఏకతాటిపైకి వచ్చి చంద్రబాబు ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలి









- **కురువల ఐక్యత చూసి కసితో ఎంపి గా పోటీ చేస్తున్న**
- **ఎంపి గా గెలిచిన వెంటనే కరువల సర్టిఫికెట్ల కోసం పార్లమెంట్లో పోరాడుతా.. బస్తిపాటి నాగరాజు**
- **కురువల ఆత్మీయ సమావేశం**
- **పాల్గొన్న కర్నూలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

కురువలంతా ఏకతాటి పైకి వచ్చి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాలని కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు... కర్నూలు జిల్లా అదోనిలో నిర్వహించిన కురువ ఆత్మీయ సమావేశంలో ఆదోని అసెంబ్లీ కూటమి బిజేపి అభ్యర్థి పార్థసారథితో కలిసి నాగరాజు పాల్గొన్నారు.. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కురువలను రాజకీయంగా గుర్తించి పెద్ద పీట వేసింది తెలుగుదేశం పార్టీనేనన్నారు.. 40 ఏళ్ళు గా జిల్లాలో కురువలకు ఏ రాజకీయ పార్టీ ఎం.పి సీటు కానీ, ఎం.ఎల్.ఏ సీటు కానీ ఇవ్వలేదని, ఇప్పుడు కురువ కులానికి చెందిన తనకు ఎం.పి సీటు ఇచ్చిన ఘనత చంద్రబాబు కే దక్కుతుందన్నారు.. ఇక గతంలో టిడిపి ఎం.పి.పి గా పోటీ పడినప్పుడు కురువ సామాజిక వర్గానికి చెందిన వైసిపి మహిళా ఎం.పి.టి.సి కులం పై ప్రేమతో తనకు ఓటు వేసిందని..కురువల్లో ఉన్న ఐక్యతను అప్పుడు చూసి కసి తో రెండున్నర సంవత్సరాల పోరాడి ఎంపి టిక్కెట్ తెచ్చుకున్నానన్నారు...తాను ఎంపి గా గెలిచిన తరవాత కురువలు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, కురువల ఎస్సీ సర్టిఫికెట్ల కోసం పార్లమెంట్లో పోరాడుతానని హామీ ఇచ్చారు... ఇది కురువలకు చివరి అవకాశం లాంటిదని, ఈ ఎన్నికల్లో తాను ఓడిపోతే కురువలకు రాజకీయ సమాధి పడినట్లేనని నాగరాజు స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సీ బీ.టీ నాయుడు, కురువ సంఘం జిల్లా అధ్యక్షులు దేవేంద్రప్ప, టీడీపీ మహిళా నాయకురాలు గుడిసె కృష్ణమ్మ, జనసేన ఆదోని ఇంచార్జ్ మల్లప్ప, బిజెపి నాయకులు, కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ టిడిపికి మద్దతు

**నంద్యాల, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలోని మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ వారు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ కు బుధవారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆదేశానుసారం మాదిగలంతా ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికల్లో టిడిపి, జనసేన ,బిజెపి, ఉమ్మడి పార్టీలకు మద్దతీయమనే సారాంశం మేరకు మాదిగ జాతి అభ్యున్నతికి పాటుపడే పార్టీలుగా అనుకూలత తెలుపుతూ కూటమి గెలుపుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకు గాను నంద్యాల అసెంబ్లీ మరియు లోక్ సభ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ కూడా ఏకగ్రీవంగా ఆమోదించింది . అసోసియేషన్ సెక్రెటరీ పుల్లన్న గతంలో రిజర్వేషన్ ఫలాలు అంది అందకపోయినా ఇప్పుడు కేంద్రంలో మనకు బిజెపి మద్దతు ఉందని ఇది మనకు మంచి అవకాశం అని ప్రభుత్వ పథకాలు మరియు న్యాయ సంబంధిత ఫలాలు అందించుటకు మాకు తప్పక సహకరించాలని మా వంతు కృషిగా మా జాతి ఓట్లను మేము వేసి వేయించి గెలిపిస్తామన్నారు.



## మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కొరకు ఉద్యమించాలి - సీఐటియు



**దేవనకొండ,మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

పెట్టుబడుదారి విధానానికి, శ్రమదోపిడికి వ్యతిరేకంగా కార్మికులు పొరటాల ద్వారా మేడే ఆవిర్భవించిందని ఆ పోరాటాన్ని కొనసాగించేందుకు కార్మిక వర్గం రైతు వ్యవసాయ కార్మికులు సిద్ధంగా ఉండాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్ సిఐటియు మండల కార్యదర్శి అశోక్ లు పేర్కొన్నారు. 138 వ మేడే ను పురస్కరించుకొని దేవనకొండ మండలంలో అరుణ పతాకాన్ని నాలుగు కేంద్రాల్లో ఆవిష్కరించారు, తెర్నేకల్ పార్టీ కార్యాలయం దగ్గర కెపి రాముడు, తేర్నే కల్ యూనియన్ పతాకాన్ని సుధాకర్ దేవనకొండ హమాలి యూనియన్ దగ్గర నాగేష్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే నని 138 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడిదారీ విధానానికి, వెట్టీ చాకిరికి, యాజమాన్యాల బానిసత్వానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పనికోసం మహాత్తరా పోరాటలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆ పోరాటాల ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. కేంద్రం గతంలో ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కాడ్ లు తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి తీసుకొస్తున్న పరిస్థితి ఉన్నదని, ఆదాని, అంబానీలకు అనుకూలంగా చట్టాలను తేస్తూ తమ విధానాలని ప్రవేశ పెడుతున్నారని కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఎనిమిది గంటల పది దినాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసే పరిస్థితి కొనసాగుతున్నదని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ విపరీతంగా పెరుగుతున్న అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు వేతనాలు పెంచడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. కార్మికుల హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. మేడే కార్యక్రమంలో తెర్నేకల్ గ్రామం నందు ఆ గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ మాజీ సర్పంచ్ రాజన్న గ్రామ పెద్దలు ప్రజా సంఘాల నాయకులు మహబూబ్, శ్రీరాములు బాషా,బజారి ,పరమేష్ ,శ్రీనివాసులు, రాముడు, లోకయ్య లింగన్న రవి ఏలియా దేవనకొండ గ్రామం నందు యూసుఫ్ బాషా పాండు మహేంద్ర నాగేంద్ర బలరాముడు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కాదు, జగన్ రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్

- **తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ హిట్**
- **ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా మేనిఫెస్టోని రూపొందించారు.**
- **నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి**

**నంద్యాల, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**



ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దగాపడిన ప్రతీ ఒక్కరికీ స్వాంతన ఇచ్చేలా కూటమి మ్యానిఫెస్టో ఉందని, యువతీ యువకుల కలలను సాకారం చేసేలా మ్యానిఫెస్టో రూపొందించిన ఘనత కూటమి పార్టీలకే దక్కిందని నంద్యాల లోక్ సభ టీడీపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి ఎన్నికల కార్యా లయంలో ఆమె పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తొలి సంతకం మెగా డీఎస్సీపై చేయనున్నారని, యువతకు ఉద్యోగాల కల్పన మాత్రమే కాకుండా నిరుద్యోగులకు భృతిని కూడా అందిస్తుందన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ ఉందని, 10 శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, మ్యానిఫెస్టో ద్వారా మరోసారి చెప్పామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాయలసీమ లోని ప్రతీ ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్ ఇచ్చి సీమ ప్రజల దాహార్ధి తీరుస్తామని, డ్వాక్రా అక్కచెల్లెళ్లకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు బోటు మరమ్మతులకు ఆర్థికసాయం అందించేందుకు టీడీపీ పార్టీ కట్టుబడి ఉందని. జగన్ మోహన్ రెడ్డి తీసుకుని వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామన్నారు, ఇది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కాదని, జగన్ రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అని ఆమె ఆరోపించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను స్థాపించేందుకు రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమాను తీసుకుని వస్తున్నామని డాక్టర్. బైరెడ్డి శబరి వివరించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మన మేనిఫెస్టో అదిరిపోయింది సైకో మేనిఫెస్టో వెలవెల బోయింది : ఫరూక్





**నంద్యాల, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బిజెపి నాయకులు సిద్ధార్థ్ సింగ్ కూటమితో మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా నంద్యాల టిడిపి పార్టీ కార్యాలయం నందు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో అదిరిపోయిందని సైకో మేనిఫెస్టో అడ్రస్ లేకుండా పోయిందన్నారు . నాయకుడు అంటే సింహాన్ని పులిని అని చెప్పుకోవడం కాదని సమర్థవంతమైన పాలనతో యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి కానీ యువతకు గంజాయి ఇచ్చి యువత భవిష్యత్తును నాశనం చేయకూడదన్నారు . నాయకుడంటే వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలి అభివృద్ధి చేయాలి కానీ పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వలేని దద్దమ్మ నాయకుడా ప్రజా ప్రతినిధా రానున్న ఐదేళ్లలో ఏమి చేయబోతున్నాం ప్రజల ఆశలను ఎలా తీర్చాలి అనే అంశాలను దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టోను విడుదల చేశామన్నారు. వృద్ధులు చిన్నపిల్లలు నొక్కే బటన్ ను ఇంట్లో ఉండి నొక్కుతూ... నేను అంతా చేశాను చెప్పుకుంటున్నాడని తెలుగుదేశం పార్టీ హయాంలో వ్యవసాయాన్ని ఆధునీకరణ చేస్తామని యువతకు మెగా డీఎస్సీ ఇస్తామని.. మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే చేస్తానని అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారని అన్నాడు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు నెలకు రూ . 3000 వేల రూపాయల నిరుద్యోగ భృతి అందజేస్తామన్నారు. మన మేనిఫెస్టోలో మహిళలను దృష్టిలో ఉంచుకొని పథకాలను ప్రకటించామన్నారు. మహిళలకు నెలకు రూ.1500 ,చొప్పున ఏడాదికి రూ.18000 వేలు, ఐదేళ్ల లో రూ. 90000 వేలు, ఇచ్చే బాధ్యత నాది అని చంద్రబాబు నాయుడు తెలిపారని అన్నాడు. జగన్మోహన్ రెడ్డి అమ్మవారి అందరికీ ఇస్తానని చెప్పి కటింగ్లు ,ఫిట్టింగ్లు, పెట్టాడని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000 ఇచ్చి చదివించి వాళ్ళకు అండగా నిలబడతానన్నారు . ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి పాల్గొన్నారు.

# తమ ప్రభుత్వం వస్తే వ్యాపారాలు పెరుగుతాయి









- **కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**
- **12వ వార్డులో టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం**

**కర్నూలు, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచి, తమ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక అందరి వ్యాపారాలు పెరుగుతాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 12వ వార్డులోని రాధాకృష్ణ థియేటర్, డబరా ప్రాంతంలో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందించి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. తనను గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. కంపెనీలు రావడం వల్ల ప్రజలకు జీవనోపాధి లభించడంతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. తమ ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామన్నారు. గౌండా, సెంట్రింగ్ పనులు చేసుకునే వారందరికీ పనులు పెరుగతాయని పేర్కొన్నారు. ఒక్క రూపాయి కట్టకుండానే ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా కల్పించే పథకాన్ని తమ ప్రభుత్వం వచ్చాక అమలు చేస్తామన్నారు. భరోసా యాత్రలో భాగంగా మహిళలతో టి.జి భరత్ ప్రత్యేకంగా మాట్లాడారు. తమ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే డ్వాక్రా సంఘాలకు రూ. 10 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ప్రతి నెలా అందించబోతున్నట్లు వివరించారు. తెలుగుదేశం పార్టీ మహిళల అభివృద్ధి, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలను దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు నాయుడు అప్పట్లోనే దీపం పథకం ప్రవేశపెట్టారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. అనంతరం మహిళలు స్థానికంగా ఉన్న సమస్యలు టి.జి భరత్‌తో చెప్పుకున్నారు. కంపుకొడుతున్న చెత్త కుప్పలను చూపించి దీని వల్ల దుర్వాసన, దోమల సమస్య ఎక్కువగా ఉందన్నారు. కాల్వలను ఎన్ని రోజులైనా క్లీన్ చేయరని మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, దళిత జేఏసీ ఛైర్మన్ బొల్లెద్దుల రామకృష్ణ, వార్డు ఇంచార్జీలు చిన్నమ్మ, క్లస్టర్ ఇంచార్జి ఈశ్వర్, బూత్ ఇంచార్జీలు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ఫ్యాన్ రెక్కలు ఊడటం ఖాయం.. కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్

- **వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా చేరికలు**





**కర్నూలు, మే 01 (పీపుల్స్ మోటివేషన్):-**

రానున్న ఎన్నికల్లో వైసీపీ ఫ్యాన్ రెక్కలు ఊడిపోనున్నాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయంలో 5వ వార్డు చిత్తారివీధికి చెందిన శేఖర్, రాము, మెహబూబ్, జొహరాపురం మాబూసుబాని కాలనీకి చెందిన అల్లాబకాష్, లతీఫ్, వలి, మాలగేరికి చెందిన మాధవస్వామి, పాండు, ఏసు, 6వ వార్డు కమేలా ప్రాంతానికి చెందిన మహిళలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కర్నూల్లో వైసీపీ నేతలందరూ తెలుగుదేశం పార్టీలోకి వచ్చేస్తున్నారన్నారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి ఖాయమన్నారు. ప్రజలందరూ వైసీపీ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. కర్నూల్లో ఏ ప్రాంతానికి వెళ్లినా సమస్యలే ఉన్నాయని పేర్కొన్నారు. సరైన వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తారన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉంటున్న తనను ఈసారి ఎన్నికల్లో గెలిపించి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. కేవలం ఎన్నికల ముందు తమను ముస్లింలకు దూరం చేసేందుకు వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నట్లు చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మోహన్, వెంకటేశ్వర్లు గౌడ్, మెహబూబ్ బాషా, లలితమ్మ, విజయలక్ష్మి, రాజేష్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

- **టీడీపీ పార్టీని విజినరీ**
- **లీడర్ చంద్రబాబు నడుపుతుంటే.. వైసీపీ ని ఓ క్రిమినల్ నడుపుతున్నాడు**
- **ఐదేళ్ల అరాచక పాలనకు ఈ ఎన్నికలతో ముగింపు పడనుంది**
- **సొంత చెల్లెలు తన అన్నకు ఓటు వెయ్యొద్దని చెబుతుందంటే జగన్ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవాలి**
- **చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది**
- **రెండు ఓట్లు సైకిల్ కి వేసి ఎంపి గా తనను, ఎమ్మెల్యే గా కే. ఈ శ్యామ్ ను గెలిపించాలి...బస్తిపాటి నాగరాజు**

**వెల్దుర్తి, మే 01 (పీపుల్స్ మోటివేషన్) :**





ఐదేళ్ల అరాచక పాలనకు ఈ ఎన్నికలతో ముగింపు పడనుందని కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కోసనాపల్లె గ్రామంలో పత్తికొండ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కే.ఈ శ్యామ్ కుమార్ తో కలిసి నాగరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని విజినరీ లీడరైన చంద్రబాబు నడుపుతుంటే, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీని మాత్రం జగన్ అనే ఓ క్రిమినల్ నడుపుతున్నాడని ఆరోపించారు.. క్రిమినల్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందా అని ప్రశ్నించిన ఆయన చంద్రబాబు తో నే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు... సొంత చెల్లెలు షర్మిల తన అన్నకు ఓటు వెయ్యొద్దని చెబుతుందంటే జగన్ పాలన ఎలా ఉందో అందరూ అర్థం చేసుకోవాలన్నారు..బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ అని ,వైకాపా నాయకులు ప్రలోభాలకు లొంగకుండా ఎన్.డీ.ఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.. ఇక రెండు ఓట్లు సైకిల్ కి వేసి ఎం.పీ గా తనను, ఎం.ఎల్.ఏ గా కే. ఈ శ్యామ్ ని గెలిపిస్తే ఇద్దరం కలిసి పత్తికొండను అభివృద్ధి చేస్తామని నాగరాజు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర

- రిజర్వేషన్ల రద్దుకూ కుట్రలు
- పూర్తి ఆధారాలు నా వద్ద ఉన్నాయి
- నా గడ్డమీదకు వచ్చి నన్నే బెదిరిస్తారా
- కెసిఆర్ బెదిరింపులకే లొంగలేదు
- గుజరాత్ వాళ్లకు లొంగుతానా
- జగిత్యాల జనజాతర సభలో మోడీపై రేవంత్ నిప్పులు

**జగిత్యాల, మే 01 (పీపుల్స్ మోటివేషన్) :**

దేశంలో రాజ్యాంగాన్ని రద్దు చేసేందకు కుట్ర జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని సాయంత్రం 4 గంటలకు ప్రెస్ మీట్ పెట్టి చెబుతానని తెలిపారు. దేశంలో బీజేపీ రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. కులగణనకు మోదీ ఒప్పుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. దేశ సంపదను మోదీ, అదానీ, అంబానీలకు దోచి పెట్టారని ఆరోపించారు. కోరుట్లలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు కాంగ్రెస్ న్యాయం చేయాలని చూస్తుందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేందుకే బీజేపీ 400 వందల సీట్లు అంటుందని ఆరోపించారు. ప్రశ్నించినందుకు తనపై మోదీ అమిత్ షా కుట్ర చేశారని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ తనపై కేసు పెట్టిందని తెలిపారు. ఈడీ, సీబీఐతో పాటు ఢిల్లీ పోలీసులు తమని భయపెట్టాలని చూస్తున్నారని, గతంలో కేసీఆర్ నూ ఇలాగే భయపడితే జనం బుద్ధి చెప్పారని అన్నారు. ఢిల్లీలో పోలీసులు, సీబీఐ ఉండొచ్చని తన దగ్గర 4 కోట్ల మంది ప్రజలు ఉన్నారని తెలిపారు. తనను అరెస్టు చేయడానికి మీకు పీఎం పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. మొదటిసారి సీఎం అయ్యాను పీఎంకు గౌరవం ఇస్తానని వెల్లడించారు. మెట్రో రైలు, మూసీ ప్రక్షాలనకు నిధులు ఇవ్వండని అడిగితే అణా పైసా ఇవ్వలేదని, హైదరాబాద్‌కు కృష్ణా జలాలు అదనంగా అడిగితే ఇయ్యలేదని విమర్శించారు. పార్లమెంట్ లో మోదీ తెలంగాణను అవమానించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజల అండతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు గతం కంటే భిన్నమన్నారు. ఇవి ఆషామాషీ ఎన్నికలు కావని అన్నారు. ప్రజలపై స్వారీ చేసేందుకు బిజెపి రెడీగా ఉందని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలవాలని భాజపా చూస్తోందని.. తద్వారా దేశాన్ని అమ్మేయాలని భావిస్తోందని వ్యాఖ్యానించారు. బలహీన వర్గాలకు దక్కాల్సిన అవకాశాలు, నిధులు రాలేదు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి. ఈ అంశంపై నేను ప్రశ్నించా. మోదీ, అమిత్‌షా నాపై పగబట్టి దిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. దిల్లీ పోలీసులతో భయపెట్టాలని చూస్తున్నారు. కేసులకు రేవంత్ భయపడడు. చర్లపల్లి జైలుకు కేసీఆర్ పంపితే తిరగబడి కొట్లాడాం. మీ దగ్గర సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు.. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలున్నారు. మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు. ఐదు రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్లయినా ఇవ్వలేదు. 20 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు చూశా. గుజరాత్ నుంచి వచ్చి తెలంగాణలో పెత్తనం చేద్దామనుకుంటున్నారు. తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య ఈ ఎన్నికల్లో పోటీ జరుగుతోదంని అన్నారు.. ప్రెస్ మీట్ పెట్టి భాజపా కుట్రలు బయటపెడతా. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తోందో వివరిస్తా. రాజ్యాంగం మార్పు అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలోనే చేర్చారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడిస్తా. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా? మోదీ భయపెడితే బెదరడానికి ఇక్కడెవరూ లేరు అని రేవంత్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు రెండు రోజుల క్రితం సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ చేశారు. మే 1వ తేదీన హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై రేవంత్‌రెడ్డి మరోసారి మోదీ ప్రభుత్వానికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పోలీసులతో తనను భయపెడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో కేసులు పెట్టినా తాను లొంగలేదని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లొంగబోనని స్పష్టం చేశారు. కేసీఆర్ జైలుకు పంపినా భయ పడలేదని అన్నారు. మోదీ కనుసన్నల్లో ఈడీ, సీబీఐ ఉండొచ్చని.. కానీ తనకు నాలుగు కోట్ల ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు. తమ ఐటీఐఆర్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రద్దు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ముక్త భారత్ అంటే తెలంగాణను అవమానించడమేనని చెప్పారు. బీజేపీ బండారం త్వరలోనే బయట పెడుతానని హెచ్చరించారు. ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎంపిగా గెలిపించాలని కోరారు. జనజాతర సభలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు నుంచి మన్నెను గెలిపించాలి

- బిఆర్ఎస వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్, మే 01 (పీపుల్స్ మోటివేషన్) :**

సమైక్య పాలనలో కరువు కాటకాలకు.. వలసలకు పేరొందిన ఉమ్మడి పాలమూరు జిల్లా.. కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా మారింది. బీఆర్ఎస్ పాలనలో సాగునీరు అందటంతో.. పడావుబడ్డ పాలమూరు నేల.. పసిడి పంటలతో సస్యశ్యామలమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీల అసమర్థత వల్ల వెనుకపడేయబడ్డ పాలమూరు ప్రాంతం.. కేసీఆర్ పరిపాలనలో సుభిక్షంగా మారింది. మహబూబ్‌నగర్ ప్రాంత అభివృద్ధికి దోహదపడ్డ గులాబీ జెండా.. ఈ గడ్డపై మరోసారి ఎగరాల్సిన సమయం వచ్చింది. మన బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి, పాలమూరు ముద్దుబిడ్డ మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీగా నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. రైల్వే స్టేషన్ల సుందరీకరణ, కొత్త రైల్వే లైన్లు, రైల్వే బ్రిడ్జీల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తన హయంలో సాధించారు. లోక్‌సభలో సుమారు రెండు వందల చర్చల్లో పాల్గొని.. మూడు వందలకు పైగా ప్రశ్నలు సంధించారు. ఎంఎస్ఎన్ ఫౌండేషన్ ద్వారా కరోనా కష్టకాలంలో, ఇతర సమయాల్లో నిరుపేదలకు అండగా నిలిచారు. మన్నె శ్రీనివాస్ రెడ్డి గళం.. మహబూబ్‌నగర్‌కి బలం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## జయరాం నాయుడు అరెస్ట్‌పై భగ్గుమన్న టీడీపీ

- త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట నేతల ఆందోళన
- టిడిపి నేతలపై అక్రమ కేసుల వెనక ఎమ్మెల్యే

**అనంతపురం, మే 01 (పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీ నేత జయరాం నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట తెలుగుదేశం నేతలు ఆందోళనకు దిగారు. అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, టీడీపీ నేతలు నిరసన చేపట్టారు. గత అర్ధరాత్రి టీడీపీ నేత జయరాం నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసిన పోలీసులు నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. దీంతో ఉద్దేశపూర్వకంగానే తెలుగుదేశం నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆందోళన చేపట్టారు. ఓటమి భయంతో స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పోలీసులతో అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక డీఎస్పీ వీర రాఘవరెడ్డిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రజల్లో వస్తున్న జనాదరణ చూసే పోలీసులతో వైసీపీ ఎమ్మెల్యే అనంత వెంకట్రాంరెడ్డి కుయుక్తులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో టీడీపీ నేతలు బయట తిరగకూడదని కక్షతో అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. టీడీపీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు భారీ సంఖ్యలో టీడీపీ నేతలు, కార్యకర్తలు చేరుకున్నారు. కాగా.. గత అర్ధరాత్రి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జయరాం నాయుడును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అర్ధరాత్రి నుంచి ధర్మవరం, ఇతర పోలీస్ స్టేషన్ల చుట్టూ ఆయనను తిప్పారు. జయరాం నాయుడు ఆచూకీ తెలపాలంటూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట టీడీపీ శ్రేణులు.. కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో జయరాం నాయుడు కుటుంబ సభ్యులను వన్ టౌన్ సిఐ రెడ్డప్ప బెదిరింపులకు గురిచేశాడు.

## సంక్షేమ కార్యక్రమాలకు డబ్బులు ఏవీ

- మద్యం ఆదాయంమే సర్కార్‌కు ఆధారం
- అలవిగాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్
- మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల విమర్శలు

**హైదరాబాద్, మే 01 (పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్ర ప్రభుత్వం వద్ద అప్పులే తప్ప.. సంక్షేమ పథకాల కోసం నిధులు లేవని, లంకెబిందెలు ఉన్నాయని వస్తే.. ఖాళీ ఖజానా కనిపిస్తోందని రేవంత్‌రెడ్డి ఎన్నో మీటింగుల్లో గోడు వెళ్లబోసుకున్నది నిజం కాదా అని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించి వారి ఓట్లను దండుకున్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిపోయిందని ఆరోపించారు. మద్యం నుంచి వచ్చే ఆదాయం తప్పా రాష్ట్ర ప్రభుత్వానికి మరో ఆదాయం మార్గం లేదన్నారు. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన హామీలను నెరవేర్చలేదని అర్థమవుతోందన్నారు. బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హస్మత్‌పేట్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సంఘాల నాయకులు, కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తనకు తెలుసని, తనను ఎంపీగా గెలిపిస్తే సమస్యలను నేరుగా మోదీకి విశదీకరించే చనువు తనకు ఉందన్నారు. దేశ ప్రజల విశ్వాసం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే బీజేపీకి మరోసారి అధికారం అందించేలా ప్రజలు సహకరించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఈటల మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని, గడిచిన నాలుగు నెలల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా ఏ హామీనీ నెరవేర్చలేకపోయారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేల పింఛను ఇవ్వలేకపోయారని ఈటల పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారన్నారు. అంతకు ముందు ఎల్బీ నగర్‌లో కార్యక్రమాలు పూర్తి చేసుకుని మెట్రోరైల్లో కేపీహెచ్‌బీ వరకూ ప్రయాణించారు. కార్యక్రమంలో నియోజకవ్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కన్వీనర్ శ్రీకర్‌రావు, కార్పొరేటర్ మహేందర్, నాయకులు యంజాల పద్మయ్య, వడ్డేపల్లి రాజేశ్వర రావు, ప్రితంరెడ్డి, సందీప్ మిశ్రా, సురేందర్‌రెడ్డి, షాజహాన్, విశ్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## నవ సందేహాలకు సమాధానం ఇవ్వండి

**అమరావతి, మే 01 (పీపుల్స్ మోటివేషన్) :**

సీఎం జగన్‌కు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బహిరంగ లేఖ రాశారు. నవ సందేహాలకు సమాధానం చెప్పాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధుల దారి మళ్లింపు వాస్తవం కాదా? సాగు భూమినిచ్చే కార్యక్రమాన్ని ఎందుకు నిలిపివేశారు? 28 పథకాలను అర్ధంతరంగా ఎందుకు ఆపేశారు?ఎస్సీ, ఎస్టీలకు పునరావాస కార్యక్రమం ఎందుకు నిలిచిపోయింది? విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు ఎందుకు తీసేశారు? ఎస్సీ, ఎస్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి ఎందుకు సీట్లు నిరాకరించారు? ఎస్సీ, ఎస్టీలపై రాష్ట్రంలో దాడులు పెరిగాయి.. ఇది మీ వివక్ష కాదా? డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని ఎందుకు సమర్థిస్తున్నారు? స్టడీ సర్కిళ్లకు నిధులివ్వకుండా ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు‘ అని షర్మిల తన లేఖలో ప్రశ్నలను సంధించారు.

## వరంగల్ కాంగ్రెస్‌లో రచ్చ

- ఎంపి అభ్యర్థి కావ్య ముందే వాగ్వాదం

**వరంగల్, మే 01 (పీపుల్స్ మోటివేషన్) :**

కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తుల పర్వం కొనసాగుతూనే ఉంది. అసలే వర్గపోరుతో కొట్లాడుకునే కాంగ్రెస్ పార్టీలో చేరికలు మరో తలనొప్పిగా మారాయి. ఇతర పార్టీల నుంచి కొత్తగా కాంగ్రెస్‌లో చేరుతుండటంతో ఆ పార్టీ క్యాడర్‌లో అస్పృంతృప్తికి కారణమవుతున్నాయి. తాజాగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలసమావేశంలో రసాభాస చోటు చేసుకుంది. మంత్రి కొండా సురేఖ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వరంగల్ సిటీలోని మినిస్టర్ కొండా సురేఖ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ముఖ్య కార్యకర్తల సమావేశానికి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య హాజరయ్యారు. కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలకు, పాత కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. కొత్తగా కాంగ్రెస్‌లో జాయిన్ అయిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ పాత కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ముందే అభ్యర్థులు కొట్టుకున్నారు. ఎంత చెప్పిన వినకపోవడంతో కార్యాలయం నుంచి కావ్య వెళ్లిపోయారు. మంత్రి కార్యాలయం రసభాసగా మారింది. వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ముందే కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టుకున్నారు. కొత్తగా కాంగ్రెస్‌లోకి వచ్చిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ మొదలైన గొడవ.. చిలికి చిలికి గాలివానలా మొదలయింది. కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలు, పాత కార్యకర్తలుగా రెండు వర్గాలుగా విడిపోయి పరస్పరం కొట్టుకున్నారు. గొడవ ఎంతకు సద్దుమణగకపోవడంతో కడియం కావ్య మధ్యలోనే వెళ్లిపోవాల్సి వచ్చింది.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కృషాంక్ అరెస్ట్

- హైదరాబాద్ ఓయూ స్టేషన్‌కు తరలింపు

**యాదాద్రి, మే 01 (పీపుల్స్ మోటివేషన్) :**

భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ఇంచార్జ్ కృషాంక్‌ను పోలీసులు బుధవారం నాడు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ చేయడంతో అదుపులోకి తీసుకున్నారు. కృషాంక్‌పై మంగళవారం పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వస్తుండగా చౌటుప్పల్ మండలం పంతంగి చెక్ పోస్ట్ వద్ద అతడిని అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కృషాంక్ యాక్టివ్‌గా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నారు. కృషాంక్‌పై కేసు నమోదు కాగా.. పోలీసులు అరెస్ట్ చేశారు. 2018కి ముందు కృషాంక్ కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద అడ్డుకున్నారు. వాహనం తనిఖీ పేరిట 30 నిమిషాల పాటు ఆయన కారును ఆపారు. హైదరాబాద్ వెళ్లేందుకు అనుమతించాలని క్రిశాంక్ పోలీసులను కోరగా, ఉన్నతాధికారులు వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం క్రిశాంక్ కారులోనే చౌటుప్పల్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎక్కి.. చౌటుప్పల్ పీఎస్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై క్రిశాంక్ స్పందిస్తూ.. తనను ఎందుకు చౌటుప్పల్ పీఎస్‌కు తీసుకెళ్తున్నారో తెలియడం లేదని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అయితే చౌటుప్పల్ నుంచి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నట్లు తెలిసింది. కాగా, క్రిశాంక్‌పై ఓయూ పీఎస్‌లో కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

## నల్లగొండలో ఎగిరేది గులాబీ జెండానే

- రెండు ఎంపి సీట్లను గెలుస్తామన్న జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట, మే 01 (పీపుల్స్ మోటివేషన్) :**


ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో ఎగిరేది గులాబీ జెండానే అని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండలం పాచ్యా నాయక్ తండాలో నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. నల్లగొండ, భువనగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం తథ్యం అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మోసపోయని ప్రజలు వాపోతున్నారు. కేసీఆర్‌ను వదులుకొని తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందని తెలిపారు. కొత్త పథకాలు ఇవ్వక పోగా కేసీఆర్ ఇచ్చినవి కొనసాగించలేని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు పక్కన పెట్టి ప్రజలకు సంబంధం లేని అంశాలతో కాంగ్రెస్, బీజేపీ నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను విస్మరించిన హస్తం పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కుమారి బాబు నాయక్, జడ్పీటీసీ సంజీవ నాయక్, పార్టీ అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఉట్కూరి సైదులు, సత్యం, గోవిందరెడ్డి, బాలాజీ నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రచారాలను ప్రజలు నమ్మరు

**వరంగల్ :** బీఆర్ఎస్ పార్టీపై గోబెల్స్ ప్రచారం చేయడం ద్వారా పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలన ఇచూసే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన ఎన్నికల ప్రచారంపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో ఫేక్ వీడియోలు,ఫేక్ ప్రచారాలు ఎన్నో చేసినా ప్రజలు నమ్మలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ చేసే అబద్దాలు, వీడియోలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బిజెపి వల్ల దేశానికి ఏమీ ఒరగలేదన్నారు. కెసిఆర్ మరోమారు ఎన్నికల ప్రచారంలోకి రావడంతో జనంఅడుగు అడుగునా నీరాజనం పలుకుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# నేడు హరిహరవీరమల్లు టీజర్ విడుదల




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్‌లో ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్‌రావు నిర్మిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' ఈ సినిమాకు సంబంధించి ఇటీవల మేకర్స్ ఓ అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. త్వరలో టీజర్ విడుదల అని తెలిపిన మేకర్స్.. తాజాగా టీజర్ ఎప్పుడు విడుదల కాబోతుందో తెలియజేశారు. మీ ముందుకు... 'ధర్మం కోసం యుద్ధం' త్వరలో! అని తెలుపుతూ.. టీజర్ అతి త్వరలో విడుదల చేయనున్నామని మెగా సూర్య ప్రొడక్షన్స్ సంస్థ అధికారికంగా ట్విట్టర్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్‌కు సంబంధించి తాజాగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. టీజర్‌ని గురువారం అంటే 2వ తేదీ ఉదయం 9 గంటలకు విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా తెలుపుతూ.. ఓ పోస్టర్ వదిలారు. ఈ పోస్టర్‌లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'వీరమల్లు' గెటప్ షెడ్ కనిపిస్తోంది. చేతిలో పవర్ ఫుల్ కత్తితో యుద్దానికి సిద్ధమైన సైనికుడిలా పవన్ కళ్యాణ్ కనిపిస్తున్నారు.

వాస్తవానికి ఈ సినిమా ఆగిపోయినట్లుగా ఇటీవల వార్తలు వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ పొలిటికల్‌గా బిజీ కావడంతో.. ఇక ఈ సినిమా సెట్స్‌కి వెళ్లడమే కష్టమే అనేలా వచ్చిన వార్తలకు నిర్మాత ఏఎం రత్నం.. ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తున్నారు. ఇప్పుడు టీజర్ వదిలి.. అలాంటి వార్తలకు పూర్తిగా ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేయబోతున్నారు. ఎన్నికల అనంతరం పవన్ కళ్యాణ్ ఈ సినిమా బ్యాలెన్స్ షూట్‌లో పాల్గొనున్నారని తెలుస్తోంది. టీజర్ గూస్‌బంప్స్ తెప్పించడం ఖాయమని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది.పవన్ కల్యాణ్ కెరీర్‌లో తొలిసారి పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. హరిహరవీరమల్లు రెండు పార్టులుగా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే లాంఛ్ చేసిన హరిహరవీరమల్లు పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలు సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే హై ఆక్టేన్ యాక్షన్ సీన్లను ఇప్పటికే రామోజీఫిలింసిటీలో చిత్రీకరించారు. పవన్ కల్యాణ్ మరోవైపు ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు కూడా చేస్తున్నాడు.

## కైకేయిగా లారాదత్తా అంటూ ప్రచారం

- రామాయణంలో అవకాశం వస్తే తప్పక నటిస్తానని వెల్లడి



బాలీవుడ్ సినీ ప్రముఖులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో ఇది రానుంది. ఈ చిత్రంలోని నటీనటుల ఎంపికపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాకపోయినా సోషల్ మీడియాలో రకరకాల పేర్లు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా తాను కైకేయి పాత్రలో నటించనున్నట్లు వస్తోన్న వార్తలపై బాలీవుడ్ నటి లారా దత్తా స్పందించారు. 'రామాయణ'పై వస్తోన్న చాలా రూమర్స్ నేనూ వింటున్నాను. వాటి గురించి పట్టించుకోవట్లేదు. కానీ, వాటిని వినడం నాకు ఆనందాన్నిస్తుంది. ఎందుకంటే అంత గొప్ప సినిమాలో నటించాలని అందరూ కోరుకుంటారు. అవకాశమిస్తే అందులోని చాలా పాత్రలు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. శూర్పణఖ, మండోదరి, కైకేయి.. వీటిల్లో ఏ పాత్ర ఇచ్చిన నేను పోషిస్తాను' అని చెప్పారు. ఇక ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు జోరుగా ప్రచారమవుతోంది. ఇప్పటికే దీని చిత్రీకరణ ప్రారంభమైందని కొన్ని ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. వాటిపై చిత్రబృందం స్పందించాల్సి ఉంది. భారీ బడ్జెట్‌తో సిద్ధం కానున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్' హీరో యశ్ సహ నిర్మాతగానూ వ్యవహరించనున్నారు. సినిమాకు ఎంతో ముఖ్యమైన సంగీతం కోసం మూవీ యూనిట్ ఆస్కార్ విజేతలను సెలక్ట్ చేసుకున్నట్లు సమాచారం. ఏఆర్ రెహమాన్‌తో పాటు హాలీవుడ్ ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ హన్స్ జిమ్మెర్ దీనికి ట్యూన్స్ అందించనున్నట్లు తెలుస్తోంది. మూడు భాగాలుగా దీన్ని విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. మొదటి పార్ట్‌ను 2025 దీపావళికి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.


## ఎన్టీఆర్‌ను కలిసిన అనుపమ్ ఖేర్

'వార్2' షూటింగ్‌తో ఎన్టీఆర్ బిజీగా ఉన్నారు. దీని చిత్రీకరణ కోసం ఆయన ముంబయిలో బస చేసిన ఎన్టీఆర్ ఇటీవల అక్కడి స్టార్స్ పార్టీలోనూ ఈ హీరో సందడి చేశారు. తాజాగా సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ ఆయనను కలిశారు. తారక్‌తో దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. తన అభిమాన నటుడైన జూనియర్ ఎన్టీఆర్‌ను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన పనిచేసే విధానం తనకెంతో ఇష్టమని ప్రశంసించారు. ఆయన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ పోస్ట్‌పై తారక్ స్పందించారు. 'నన్నెప్పుడూ మెచ్చుకునే మీ పనితీరు కూడా మాటలకందనిది. భవిష్యత్తు తరాలకు మీరు స్ఫూర్తినిస్తూనే ఉండాలని కోరుకుంటున్నా' అని రాసుకొచ్చారు. ఈ ఫొటోను షేర్ చేస్తోన్న అభిమానులు.. 'ప్రశాంత్ నీల్–ఎన్టీఆర్ కాంబోలో రానున్న చిత్రంలో అనుపమ్‌ఖేర్ నటిస్తున్నారా?' అని కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరేమో 'వార్2'లో ఆయన ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతం తారక్ 'దేవర'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం పాటలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. ఈ చిత్రంతో జాన్వీ తెలుగు తెరకు పరిచయమ వుతుండగా, సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. రెండు భాగాలుగా విడుదల కానున్న ఈ చిత్రం మొదటి పార్ట్‌ను అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు బాలీవుడ్‌లో హృతిక్ రోషన్ హీరోగా రూపొందుతోన్న 'వార్2'లోనూ ఎన్టీఆర్ నటిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాతో బాలీవుడ్‌తోపాటు వరల్డ్‌వైడ్‌గా ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్.

## ట్రెండింగ్ అవుతున్న పుష్ప సింగిల్ ప్రోమో లుక్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప.. ది రూల్ . ఈ మూవీ నుంచి మ్యూజికల్ అప్‌డేట్ ఇస్తూ ఫస్ట్ సింగిల్ ప్రోమో పుష్ప ను లాంఛ్ చేయగా.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫుల్ సాంగ్ లాంఛ్ కంటే ముందు ఏదో ఒక లుక్ విడుదల చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్. ఇండియా మాస్ సెన్సేషన్ పుష్పరాజ్ ఇక్కడ.. బ్లాక్ బస్టర్ సాంగ్‌తో స్వాగతం పలుకుదాం.. అంటూ సుమోలో నుంచి స్టైలిష్‌గా దిగుతున్న లుక్ పుష్ప పుష్ప సాంగ్ ఏ రేంజ్‌లో ఉండబోతుందో చెప్పకనే చెబుతోంది.

ఇవాళ సాయంత్రం 5:04 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీతోపాటు బెంగాలీ భాషల్లో విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ లాంఛ్ చేసిన తాజా స్టిల్ ట్రెండింగ్ అవుతోంది. ఈ మూవీ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తు?న్నాడు. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ భూషణ్ కుమార్ టీ సిరీస్ దక్కించుకుంది.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com